అవార్డు అందజేత

అవార్డు తీసుకుంటున్న చింతల పోశవ్వ

కామారెడ్డి, అక్టోబర్ 15 : పట్టణానికి చెందిన చింతల పోశవ్వ తెలంగాణ గవర్నర్ జిష్టుదేవ్ శర్మ చేతుల మీదుగా మంగళవారం అవార్డును అందుకున్నది. ఇంటర్నేషనల్ వైట్ కెన్ డే (చీకట్లో నుంచి వెలుగులోకి ప్రయాణం) కార్యక్రమాన్ని పురస్కరించుకొని హైదరాబాద్‌లో గవర్నర్ అధికారిక సాంస్కృతిక భవన్‌లో పోశవ్వకు అవార్డును అందజేశారు. సేవ్ ఎన్విరాన్‌మెంట్‌లో భాగంగా గో ఆధారిత ప్రొడక్ట్ తయారు చేసినందుకు అవార్డును అందజేశారు.

చేతులు శుభ్రంగా కడుక్కోవాలి

ఎల్లారెడ్డి/కామారెడ్డి, అక్టోబర్ 15: చేతులు శుభ్రంగా కడుక్కొని ఆహారం తినాలని ఎంపీడీవో లక్ష్మి అన్నారు. ఎల్లారెడ్డి మండలంలోని మల్లయ్యపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించిన ప్రపంచ హ్యాండ్ వాష్ డేలో ఆమె పాల్గొని విద్యార్థులతో మాట్లాడారు. తినే ముందు చేతులు తప్పకుండా శుభ్రం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం విశ్వనాథం, శేఖర్, పంచాయతీ కార్యదర్శి రాజు, కారోబార్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. కామారెడ్డిలోని గంజ్ పాఠశాలలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ హ్యాండ్ వాష్ డేను నిర్వహించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు రాజనర్సింహారెడ్డి, క్లబ్ కార్యదర్శి సత్యనారాయణ, కోశాధికారి కృష్ణహరి, సభ్యులు కాశీనాథం, భాస్కర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నీలం లింగం, ఉపాధ్యయులు తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలు కోసం ఉద్యమించాలి

భిక్కనూరు, అక్టోబర్ 15 : హామీల అమలు కోసం ప్రజలు ఉద్యమించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకట్ గౌడ్ అన్నారు. మండలంలోని జంగంపల్లి గ్రామంలో సీపీఎం పార్టీ మండల ప్రథమ మహాసభను మంగళవారం నిర్వహించారు. పార్టీ జెండాను ఆవిష్కరించి అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నదని అన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు చంద్రశేఖర్, కొత్త నర్సింహులు, నర్సవ్వ, రామస్వామి, చంద్రకళ, ప్రవీణ్, నర్సింహులు, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎల్వోసీ అందజేత

రాజంపేట్, అక్టోబర్ 15 : మండలంలోని ఆర్గొండ గ్రామానికి చెందిన కంకణాల సింధూజ కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నది. ఆపరేషన్ చేయించుకోలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని స్థానిక నాయకులు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ప్రణీత్‌రెడ్డి ఆధ్వర్యంలో బాధితురాలికి రూ.రెండు లక్షల 50 వేల ఎల్వోసీని అందజేశారు. కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా కట్ట మైసమ్మ పండుగ

బాన్సువాడ రూరల్, అక్టోబర్ 15 : బాన్సువాడ మండలం ఇబ్రహీంపేట్ గ్రామంలో మంగళవారం కట్ట మైసమ్మ పండుగను గ్రామస్తులు భక్తి శ్రద్ధలతో జరుపుకొన్నారు. ఈ సందర్భంగా కులాల వారీగా కట్ట మైసమ్మ ఆలయంలో నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రతి సంవత్సరం మైసమ్మ పండుగ చేయడం ఆనవాయితీగా వస్తున్నదని గ్రామ పెద్దలు తెలిపారు. గ్రామ పెద్దలు నారాయణ రెడ్డి, హన్మాండ్లు, సాయిలు యాదవ్, సాయాగౌడ్, అశోక్ గౌడ్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

గండివేట్‌లో ధాన్యం కుప్పలను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

మాచారెడ్డిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సొసైటీ చైర్మన్

- అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి
- కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన అధికారి

గాంధారి, అక్టోబర్ 15: కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కుప్పలు తడవకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని గండివేట్ గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రానికి రైతులు తీసుకువచ్చిన ధాన్యం కుప్పలను ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడారు. కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యాన్ని ఎత్తు ప్రదేశంలో పోయాలన్నారు. వర్షం వస్తే తడవకుండా కప్పేందుకు టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని కేంద్రం నిర్వాహకులకు సూచించారు. అంతకుముందు ఆయన గాంధారి తహసీల్ కార్యాలయాన్ని సందర్శించి, రికార్డులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ సతీశ్‌రెడ్డి, ఎంపీడీవో రాజేశ్వర్, నాయబ్ తహసీల్దార్ రవి, గిర్దావర్ ప్రదీప్, ముదెల్లి విండో కార్యదర్శి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి

మాచారెడ్డి, అక్టోబర్ 15 : రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని మాచారెడ్డి సొసైటీ చైర్మన్ పూల్‌చంద్‌నాయక్ అన్నారు. మాచారెడ్డి గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని ఆయన మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని రైతులకు సూచించారు. దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. సొసైటీ డైరెక్టర్లు బుచ్చిరెడ్డి, కిషన్‌గౌడ్, రావుల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

భిక్కనూరు, అక్టోబర్ 15 : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు అన్నారు. భిక్కనూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరను ప్రభుత్వం కల్పిస్తున్నదని అన్నారు. దళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రకాంత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, వైస్ చైర్మన్ స్వామి, మాజీ సర్పంచులు తునికి వేణు, నర్సింహారెడ్డి, విండో వైస్ చైర్మన్ ముచ్చర్ల రాజిరెడ్డి, ఏడీఏ అపర్ణ, ఏవో రాధ, తహసీల్దార్ శివ ప్రసాద్, ఏఈవో వినోద్ గౌడ్, నాయకుడు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

బాన్సువాడలో పాక్షికంగా బంద్

వినతిపత్రం అందజేస్తున్న మైనార్టీలు

బాన్సువాడ, అక్టోబర్ 15 : పట్టణంలో చేపట్టిన బంద్ పాక్షికంగా సాగింది. నరసింగనందన్ స్వామిజీ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మైనార్టీలు మంగళవారం బాన్సువాడ బంద్ ప్రకటించారు. పట్టణంలోని పలు దుకాణాలు మూసి వేయగా, కొన్ని దుకాణాలను తెరిచి వ్యాపారాలు చేసుకోవడంతో పాక్షికంగా బంద్ సాగింది. ఈ సందర్భంగా పట్టణంలోని మైనార్టీ మత పెద్దలు, యువకులు, ఆయా మసీద్ కమిటీ సభ్యులు ర్యాలీ చేపట్టారు. సబ్‌కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని డీఏవోకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మైనార్టీ ఫంక్షన్ హాల్ అధ్యక్షుడు అబ్దుల్ వాహబ్, ఎజాస్, మీరా, రియాజ్, ఇంతియాజ్, హైమద్, సయ్య ద్ ఫసి, మహ్మద్ అసద్, అజీం, హబీబ్, రఫిక్, మూసా, అలీమొద్దీన్ బాబా తదితరులు పాల్గొన్నారు.

బెంచీల వితరణ

భిక్కనూరు, అక్టోబర్ 15 : జిల్లా సమాచార హక్కు చట్టం ప్రతినిధి గంగల రవీందర్ తన తండ్రి బాలయ్య జ్ఞాపకార్థం భిక్కనూరు ఆర్టీసీ బస్టాండ్‌కు బెంచీలను అందజేశారు. ప్రయాణికులు కూర్చునేందుకు సౌకర్యాలు లేకపోవడంతో తన వంతు సహాయంగా నాలుగు బెంచీలను అందజేశారు. ఆయన వెంట వేణు, రామగిరి, ఆర్టీసీ కంట్రోలర్ మల్లేశం ఉన్నారు.

యువతి అదృశ్యం

మాచారెడ్డి, అక్టోబర్ 15 : మండల కేంద్రానికి చెందిన పోదర్ల లహరి అదృశ్యమైనట్లు ఎస్సై అనిల్ తెలిపారు. ఈ నెల 14న కామారెడ్డిలోని గురు కంప్యూటర్ ఇనిస్టిట్యూట్‌లో కంప్యూటర్ నేర్చుకోవడానికి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. తల్లి పోదర్ల సునీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

అదనపు కలెక్టర్‌ను కలిసిన జిల్లా గ్రంథాలయ చైర్మన్

కామారెడ్డి, అక్టోబర్ 15 : జిల్లా కేంద్రంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డిని జిల్లా గ్రంథాలయ నూతన చైర్మన్‌గా నియామకమైన మద్ది చంద్రకాంత్‌రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనను కలిసిన వారిలో డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ రావు, భిక్కనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోనె శ్రీనివాస్, బీబీపేట మండల అధ్యక్షుడు సుతార్ రమేశ్, మసూద్, తేజ ప్రసాద్, సలీం ఉన్నారు.

నీటి శుద్ధి యంత్రాన్ని ధ్వంసం చేసిన వారిని శిక్షించాలి

వాటర్ ట్యాంక్ వద్ద మరమ్మతులు చేయిస్తున్న మాజీ సర్పంచ్

భిక్కనూరు, అక్టోబర్ 15 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నీటిశుద్ధి యంత్రాన్ని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని మాజీ సర్పంచ్ తునికి వేణు అన్నారు. పాఠశాలను ఆయన మంగళవారం సందర్శించి మాట్లాడారు. పాఠశాలలో రెండు రోజుల క్రితం గుర్తు తెలియని దుండగులు నీటి శుద్ధి యంత్రాన్ని ధ్వంసం చేశారని తెలిపారు. గది తలుపులు పగులగొట్టి యంత్రాన్ని నల్లాలను ధ్వంసం చేశారని చెప్పారు. కొత్త నల్లాలను తెప్పించి, వాటర్ ట్యాంక్ వద్ద మరమ్మతులు చేయించారు. ఈ ఘటనకు పాల్పడిన వారిని పోలీసులు గుర్తించి శిక్షించాలని కోరారు. పాఠశాలకు నైట్ వాచ్‌మన్ లేని విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. పాఠశాలలో విలువైన వస్తువులు ఉన్నాయని తెలిపారు. దాతల సహాయంతో పాఠశాల చుట్టూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్, ఉప్పరి సాయిలు, సుబ్బారావు, హెడ్ మాస్టర్ శ్రీనాథ్ పాల్గొన్నారు.

జాతీయ స్థాయి సదస్సుకు భిక్కనూరు ప్రధానోపాధ్యాయుడు

భిక్కనూరు, అక్టోబర్ 15: దేశ రాజధాని ఢిల్లీలో ఈ నెల 17 నుంచి 19 వరకు నిరంతర వృత్తిపర అభివృద్ధి అనే అంశపై జాతీయ స్థాయి సదస్సు నిర్వహించనున్నారు. ఈ సదస్సుకు ఒక్కో రాష్ట్రం నుంచి ఒక ప్రతినిధిని ఎంపిక చేయగా.. మన రాష్ట్రం నుంచి భిక్కనూరు బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనాథ్ ఎంపికయ్యారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. మూడు రోజులపాటు నిర్వహించనున్న ఈ సదస్సులో పాఠశాల నాయకులు నిరంతర వృత్తి పర అభివృద్ధి తదితర అంశాలపై చర్చించి, నిబంధనలు రూపొందించనున్నారు.

మాజీ రాష్ట్రపతి జయంతి వేడుకలు

రామారెడ్డిలో అబ్దుల్‌కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

బిచ్కుంద/రామారెడ్డి/మాచారెడ్డి, అక్టోబర్ 15: బిచ్కుంద ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అశోక్ మాట్లాడుతూ.. సామాన్య కుటుంబం నుంచి మిస్సైల్ మ్యాన్‌గా ఎదిగిన వ్యక్తి అబ్దుల్ కలాం అన్నారు. కలాం చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఐక్యూసీ కో-ఆర్డినేటర్ డాక్టర్ రమేశ్‌బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

రామారెడ్డిలోని గ్రామ పంచాయతీ ఆవరణలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, వైస్ ఎంపీపీలు నారెడ్డి దశరథ్ రెడ్డి, ముత్తినేని రవీందర్‌రావు, డాక్టర్ సురేశ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పడిగెల శ్రీనివాస్, గ్రామ పంచాయతీ కార్యదర్శి క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు. మాచారెడ్డి మండలంలోని ఘన్‌పూర్ జడ్పీహెచ్ఎస్‌లో మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలామ్ జయంతి సందర్భంగా ప్రపంచ విద్యార్థి దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అబ్దుల్ కలామ్ దేశానికి చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శారద, అంజలి, రమా, రజిత, గోపాలకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏఎంసీకి కొత్త భవనం నిర్మించాలని తీర్మానం

సమావేశంలో పాల్గొన్న ఎల్లారెడ్డి ఏఎంసీ పాలకవర్గ సభ్యులు

ఎల్లారెడ్డి, అక్టోబర్ 15: ఎల్లారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ కోసం కొత్తగా భవనం నిర్మించాలని నూతన పాలకవర్గం తీర్మానించింది. పాలకవర్గ మొదటి సమావేశాన్ని చైర్‌పర్సన్ రజితా వెంకట్రాంరెడ్డి అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలకు ఆమోదం తెలిపారు. ఎల్లారెడ్డిలో పది దుకాణాలతో వ్యాపార సముదాయం నిర్మించాలని, సీసీ కెమెరాలు ఏర్పాటుచేయాలని, నాగిరెడ్డిపేట మండలం లింగంపల్లి వద్ద వంద టన్నుల సామర్థ్యం ఉన్న వేయింగ్ బ్రిడ్జి ఏర్పాటుచేయాలని తీర్మానించారు. రైతులకు మెరుగైన సేవలను అందిస్తామని పాలకవర్గ సభ్యులు తెలిపారు. సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జొన్నల రాజు, సభ్యులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రికార్డ్ అసిస్టెంట్ మృతికి సంతాపం

ఎల్లారెడ్డి రూరల్, అక్టోబర్ 15: ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో రికార్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ధర్మం పాల్ సోమవారం మృతి చెందాడు. దీంతో మంగళవారం కాలేజీలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మృతికి సంతాపం ప్రకటించారు. కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ చంద్రకాంత్, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

డీఆర్డీవో సురేందర్

చేపల పెంపకం యూనిట్‌ను పరిశీలిస్తున్న డీఆర్డీవో సురేందర్

లింగంపేట, అక్టోబర్ 15: చేపల పెంపకం యూనిట్‌తో ఆర్థికాభివృద్ధి సాధించాలని డీఆర్డీవో సురేందర్ స్వయం సహాయక సంఘాల సభ్యులకు సూచించారు. మండలంలోని బాయంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన చేపల పెంపకం యూనిట్‌ను ఆయన మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా డీఆర్డీవో మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించడానికి రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నుంచి తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలన్నారు. చేపల పెంపకం, పాల డెయిరీ, పాడిపరిశ్రమ, కిరాణ దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. చేపల పెంపకం యూనిట్ నిర్వహణ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. కొనుగోలు కేంద్రం నిర్వహణపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయనవెంట మార్కెటింగ్ డీపీఎం రమేశ్ బాబు, ఎంపీడీవో నరేశ్, ఏపీఎం శ్రీనివాస్, సీసీ స్వప్నతోపాటు స్వయం సహాయక సంఘాల మహిళలు ఉన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాట్లు చేయాలి..

మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేయనున్న కొనుగోలు కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని డీఆర్డీవో సురేందర్ సూచించారు. లింగంపేటలోని రైతు వేదికలో సెర్ప్, ఉపాధి హామీ పథకం, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ శాఖ, సహకార సంఘాల సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. దొడ్డు, సన్న రకం ధాన్యం మద్దతు ధర వివరాలను అందుబాటులో ఉంచాలన్నారు. కేంద్రాల వద్ద తాగునీటి సౌకర్యం కల్పించాలని, విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యాన్ని వరుస క్రమంలో తూకం వేయించాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులదే అని స్పష్టంచేశారు. గ్రామాల్లో నిర్మాణం చేపట్టిన డంపింగ్ యార్డుల నిర్వహణపై నిర్లక్ష్యం చేయొద్దన్నారు.తడి, పొడి చెత్త సేకరణపై గ్రామస్తులకు అవగాహన కల్పించాలని సూచించారు. సమావేశంలో ఎంపీడీవో నరేశ్, ఏపీఎం శ్రీనివాస్, ఏవో అనిల్‌కుమార్, ఎంపీవో మల్లారి, ఈఆర్ఎస్ ఏపీవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు కారణాలతో ముగ్గురి ఆత్మహత్య

ఎల్లారెడ్డి, అక్టోబర్ 15: వేర్వేరు కారణాలతో వేర్వేరు ప్రదేశాల్లో మంగళవారం ముగ్గురు ఆత్మహత్య చేసుకున్నారు. జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని మల్లయ్యపల్లి గ్రామంలో చోటుచేసుకున్నది. ఎస్సై మహేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గడ్డం భూమ య్య(46) తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నాడు. దీంతోపాటు మద్యానికి బానిసయ్యాడు. జీవితంపై విరక్తిచెందిన అతడు మంగళవారం గ్రామ శివారులోని ఓ చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు. మృతుడికి ఒక కుమారుడు ఉన్నాడు.

అనారోగ్యంతో వివాహిత..

మల్లవ్వ (ఫైల్)

రామారెడ్డి, అక్టోబర్ 15: రామారెడ్డి మండలంలోని ఇసన్నపల్లి గ్రామానికి చెందిన కొంపల్లి మల్లవ్వ(22) ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నది. ఎస్సై నరేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. మల్లవ్వ భర్త రెండు నెలల క్రితం ఉపాధి కోసం ఇతర దేశాలకు వెళ్లాడు. ఆమె నరాల నొప్పితో బాధపడుతున్నది. దవాఖానల్లో చూయించుకున్నా వ్యాధి నయం కాలేదు. దీంతో మనస్తాపం చెంది మంగళవారం మధ్యాహ్నం ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నది. ఆమెకు ఏడు నెలల కుమారుడు ఉన్నాడు. మృతురాలి అత్త పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

ఆరోగ్యం బాగాలేక ఒకరు..

రాములు (ఫైల్)

నిజాంసాగర్, అక్టోబర్ 15: అరోగ్యం బాగోలేకపోవడంతో జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మహ్మద్‌నగర్‌లో మంగళవారం చోటు చేసుకున్నది. ఏఎస్సై రాజేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన చింతల రాములు(65) అనారోగ్యంతో బాధపడుతున్నాడు. దీంతో జీవితంపై విరక్తిచెంది ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి కుమారుడు కాశీరాం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

ప్రమాదవశాత్తు బావిలో పడి ఒకరు మృతి

రామారెడ్డి, అక్టోబర్ 15: ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతిచెందిన ఘటన సదాశివనగర్ మండలం లింగంపల్లి గ్రామాల్లో చోటు చేసుకున్నది. ఎస్సై రంజిత్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెంది కొలిపాక గణేశ్ (36) సోమవారం సాయంత్రం తమ పొలం పక్కనే ఉన్న మోట బావిలోకి నీళ్లు తాగేందుకు దిగాడు. ప్రమాదవశాత్తు కాలు జారి పడడంతో నీటిలో మునిగి మృతిచెందాడు. మృతుడి భార్య శ్యామల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

యువకుడి ఆత్మహత్యాయత్నం

రామారెడ్డి, అక్టోబర్ 15: మద్యం మత్తులో ఓ యువకుడు ఆత్మహత్యాయత్నం చేశాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రామారెడ్డికి చెందిన కట్టబాబు మద్యం మత్తులో వాటర్ ట్యాంక్ ఎక్కాడు. అక్కడ బ్యానర్ బట్టలతో స్టీల్ రెయిలింగ్‌కు ఉరేసుకొని కిందకు దుంకే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో రెండు రెయిలింగ్‌ల మధ్యలో ఇరుక్కున్నాడు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న పోలీసులు.. స్థానికుల సహాయంతో అతడిని కిందికి దించారు. చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో కామారెడ్డి ఏరియా దవాఖానకు తరలించారు.

ఇరువర్గాల ఘర్షణ : పలువురిపై కేసు

రామారెడ్డి, అక్టోబర్ 15: సదాశివనగర్ మండలంలోని లింగంపల్లి గ్రామంలో సోమవారం రాత్రి ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగింది. డబ్బుల విషయంలో గుండెల్లి మోహన్, గుండెల్లి సాయిలు, అనిల్ కుమార్‌ను అదే గ్రామానికి చెందిన గుండెల్లి సంతోష్, ప్రదీప్, శ్రీకాంత్, ఆకాశ్ కలిసి కత్తితో దాడిచేశారు. దీంతో మోహన్, సాయిలుకు గాయాలయ్యాయి. బాధితులను వారి కుటుంబీకులు కామారెడ్డి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పలువురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రంజిత్ మంగళవారం తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★I, SOMA AMRUTHA, R/o. H.No. 4-67/10, Nagampet, Balkonda, Nizamabad. I have changed name/ Surname as RAMPURAM AMRUTHA
NTZ-334480

CHANGE OF NAME
★I, MADUPU GANGAREDDY, R/o. H.No. 10-57, Venkateshwara Colony, Mamidipally, Armoor, Nizamabad. I have changed Name/ Surname as MADUPU CHINNA GANGAREDDY
NTZ-334480

CHANGE OF NAME
★I, SRI NARSUBAI, R/o. H.No.6-2, Ankapur, Armoor, Nizamabad. I have changed name/ Surname as SRIRAM NARSUBAI
NTZ-334480

CHANGE OF NAME
★I, SRI SANTOSH KUMAR, R/o. H.No.6-2, Ankapur, Armoor, Nizamabad. I have changed Name/ Surname as SRIRAM SANTOSH KUMAR
NTZ-334480

CHANGE OF NAME
★I, SOMA GANGAREDDY, R/o. H.No.4-67/10, Nagampet, Balkonda, Nizamabad. I have changed Name/ Surname as RAMPURAM GANGAREDDY
NTZ-334480

CHANGE OF NAME
★I, SRI NARSAIAH, R/o. H.No. 6-2, Ankapur, Armoor, Nizamabad. I have changed Name/ Surname as SRIRAM NARSAIAH
NTZ-334480

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన
4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్: 91827 77590

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

క్రమం తప్పకుండా తాగునీటిని సరఫరా చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎల్లారెడ్డి డివిజనల్ పంచాయతీ అధికారి సురేందర్

గాంధారి, అక్టోబర్ 15: గ్రామాల్లో ప్రతి రోజూ తాగునీటి సరఫరాను సక్రమంగా చేయాలని ఎల్లారెడ్డి డివిజనల్ పంచాయతీ అధికారి సురేందర్ అన్నారు. గాంధారిలోని రైతు వేదికలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో తాగునీటి సరఫరాపై గ్రామపంచాయతీ వాటర్‌మెన్లకు శిక్షణను నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన డీఎల్పీవో మాట్లాడుతూ.. గ్రామాల్లో తాగునీటి సరఫరాను ప్రతి రోజూ క్రమంతప్పకుండా చేయాలని సూచించారు. దీంతోపాటు తాగునీటి సరఫరా చేసే పైప్‌లైన్లు లీకేజీ లేకుండా చూసుకోవాలన్నారు. వాటర్ ట్యాంకులు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని తెలిపారు. తాగ